సాక్షి

# స్టార్టప్ ఆవిష్కరణలకు ప్రోత్సాహం



లింగేశ్వరరెడ్డిని సన్మానిస్తున్న వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు, తదితరులు

**డెంకాడ:** స్టార్టప్ ఆవిష్కరణలకు మంచి ప్రోత్సాహం ఉందని హైదరాబాద్ ఏఐసీటీఈ సౌత్ సెంట్రల్ రీజనల్ మేనేజర్ డాక్టర్ భీమా లింగేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఆధర్యంలో ఏఐసీటీఈ ఇన్నోవేషన్ సెంటర్ రీజనల్ మీట్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏఐసీటీఈ ఇన్నోవేషన్ సెంటర్ ప్రాముఖ్యతను వివరించారు. ఐపీ, టెక్నాలజీ బదిలీల పట్ల తీసుకోవాల్సిన చొరవపై అధ్యాపకులకు, ఔత్సాహిక విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఐటీసీఈ పలు ప్రోత్సాహక కార్యక్రమాలైన కపిలి–పేటెంట్ ఫైలింగ్, యుక్తి–విద్యార్థుల ఇన్నోవేషన్, వ్యవసాయ, ఆర్గానిక్ ఆవిష్కరణలు నిర్వహిస్తోందన్నారు. అనంతరం ఆయనను కళాశాల సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తమ్మినేని హరిబాబు, ఐఐసీ విభాగం డీన్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# స్టార్టప్‌లకు భారీగా ప్రోత్సాహకాలు

## ఎఐసిటిఇ మేనేజర్ భీమా లింగేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి-డెంకాడ

స్టార్టప్‌లకు భారీగా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు ఎఐసిటిఇ మేనేజర్ భీమా లింగేశ్వర్‌రెడ్డి తెలిపారు. లెండి కళాశాలలో ఎఐసిటిఇ ఇండోవేషన్ సెంటర్ రీజనల్ మీటప్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నూతనంగా నెలకొల్పిన ఎఐసిటిఇ ఇండోవేషన్ సెంటర్ ప్రాముఖ్యత మరియు టెక్నాలజీ బదిలీ పట్ల తీసుకోవాల్సిన చొరవ గురించి అధ్యాపకులకు, ఔత్సాహిక విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ ప్రతినిధి డాక్టర్ చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, ఐఐసి విభాగం డీన్ వై.వి.కోటేశ్వర్ రావు, కార్యక్రమ నిర్వాహకులు ఆర్.సంతోష్, ప్రొఫెసర్ ఎ.వి.పరాంకుశం, తిరుమల పాల్గొన్నారు.

Date: 2025-07-26, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

ఆంధ్రప్రభ

# స్టార్టప్ ఆవిష్కరణలకు భారీగా ప్రోత్సాహం



● లెండి ఏఐసీటీఈ మేనేజర్ డాక్టర్ భీమాలింగేశ్వర్‌రెడ్డి

డెంకాడ,జూలై25(ఆంధ్రప్రభ) జొన్నాడ లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎల్ ఐ ఈ టి) ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఆధ్వర్యంలో "ఇండోనేషన్ సెంటర్ రీజనల్ మీట్ అప్" కార్యక్రమం హైదరాబాద్ ఏ ఐ సి టి ఈ -సౌత్ సెంట్రల్ రీజినల్ ఆఫీస్ నుండి విచ్చేసిన మేనేజర్, టెక్నాలజీ ట్రాన్స్ఫర్, డా. భీమాలింగేశ్వర రెడ్డి నిర్వహించారు. నూతనంగా నెలకొల్పిన ఏ ఐ సి టి ఈ ఇండోవేషన్ సెంటర్, ప్రాముఖ్యత , ఎల్ పి , టెక్నాలజీ బదిలీ పట్ల తీసుకోవాల్సిన చొరవ గురించి అధ్యాపకులకు, ఔత్సాహిక విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలు కళాశాల ఎల్ ఎల్ సి, స్టార్ట్ అప్ ప్రతినిధులు పాల్గొనుటకు ఆహ్వానించారు. ఆవిష్కరణలుకి మద్దతు ఇవ్వడంలో తమ సంస్థల బలాలు మరియు సవాళ్లను తెలుసుకొని వాటిని అధిగమించడానికి ఏ ఐ సి టి ఈ ఇండోవేషన్ అందించే సహాయం పై అవగాహన గూర్చి చర్చించారు.

డాక్టర్. భీమ లింగేశ్వర్ రెడ్డి స్టార్టప్ మరియు పేటెంట్ కొరకు ఏ ఐ సి టి ఈ అందిస్తున్న పలు పథకాలను గూర్చి అధ్యాపకులు , విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల నూతన ఆలోచనలను మరియు పరిజ్ఞాన అభివృద్ధి కొరకు స్టార్ట్ అప్స్ నెలకొల్పడానికి ఏ ఐ సి టి ఈ పలు ప్రోత్సాహక కార్యక్రమాలైన కపిల- పేటెంట్ ఫైలింగ్, యుక్తి- విద్యార్థుల ఇన్నోవేషన్, వ్యవసాయ మరియు ఆర్గానిక్ ఆవిష్కర పథకాల నిర్వహిస్తోందని తెలిపారు.

గీతం విశ్వవిద్యాలయం నుండి విచ్చేసిన డాక్టర్. చంద్ర మౌళి ప్రిన్సిపుల్ వెంచర్ కోచ్, గౌరవ అథిదిగా విచ్చేసారు. విద్యార్థులు ఉపాధి అవకాశాల కన్నా నూతన ఆవిష్కరణలను ఉత్పత్తి చేసే స్టార్ట్ అప్ నెలకొల్పటానికి కృషిచేయాలని తెలిపారు. ప్రభుత్వం నుండి ఏ ఐ సి టి ఈ అందిస్తున్న సహాయ కార్యక్రమాల గూర్చి తెలిపారు.

వైస్ ప్రిన్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, ఎల్ ఎల్ సివిభాగ డీన్ డాక్టర్. వై.వి.కోటేశ్వర్ రావు, కార్యక్రమం నిర్వాహకులు డాక్టర్. రౌతు.సంతోష్, ప్రొఫెసర్ డాక్టర్. ఏ.వి. పరాంకుశం, డాక్టర్. వై.తిరుమల, పలు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

26/07/2025 | Vijayanagaram | Page : 2
Source : https://epaper.prabhanews.com

విశాలాంధ్ర

# స్టార్ట్ అప్ ఆవిష్కరణలకు భారీగా ప్రోత్సాహం

**లెండిలో (ఏఐసిటీఈ) మేనేజర్ డా. భీమాలింగేశ్వర్ రెడ్డి**



విశాలాంధ్ర-డెంకాడ : జొన్నాడ, శుక్రవారం లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎల్ఐఈటి) ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమం హైదరాబాద్ (ఏఐసిటీఈ) -సౌత్ సెంట్రల్ రీజినల్ ఆఫీస్ నుండి విచ్చేసిన మేనేజర్, టెక్నాలజీ ట్రాన్స్ఫర్, డా భీమా లింగేశ్వర రెడ్డి నిర్వహించారు. నూతనంగా నెలకొల్పిన ఏఐసిటీఈ ఇండోవేషన్ సెంటర్, ప్రాముఖ్యత, ఐపి, టెక్నాలజీ బదిలీ పట్ల తీసుకోవాల్సిన చొరవ గురించి అధ్యాపకులకు మరియు ఔత్సాహిక విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలు కళాశాల ఐఐసీ, స్టార్ట్ అప్ ప్రతినిధులు పాల్గొనుటకు ఆహ్వానించారు. ఆవిష్కరణలుకి మద్దతు ఇవ్వడంలో తమ సంస్థల బలాలు, సవాళ్లను తెలుసుకొని వాటిని అధిగమించడానికి అందించే సహాయం పై అవగాహన గూర్చి చర్చించారు. డా. భీమ లింగేశ్వర్ రెడ్డి స్టార్టప్ మరియు పేటెంట్ కొరకు అందిస్తున్న పలు పథకాలను గూర్చి అధ్యాపకులు మరియు విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల నూతన ఆలోచనలను మరియు పరిజ్ఞాన అభివృద్ధి కొరకు స్టార్ట్ అప్స్ నెలకొల్పడానికి పలు ప్రోత్సాహక కార్యక్రమాలైన కపిల- పేటెంట్ ఫైలింగ్, యుక్తి- విద్యార్థుల ఇన్నోవేషన్, వ్యవసాయ మరియు ఆర్గానిక్ ఆవిష్కర పథకాల నిర్వహిస్తోందని తెలిపారు. గీతం విశ్వవిద్యాలయం నుండి విచ్చేసిన డా. చంద్ర మౌళి ప్రిన్సిపుల్ వెంచర్ కోచ్, గౌరవ అథిదిగా విచ్చేసారు. విద్యార్థులు ఉపాధి అవకాశాల కన్నా నూతన ఆవిష్కరణలను ఉత్పత్తి చేసే స్టార్ట్ అప్ నెలకొల్పటానికి కృషిచేయాలని తెలిపారు. ప్రభుత్వం నుండి అందిస్తున్న సహాయ కార్యక్రమాల గూర్చి తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, ఐఐసీ విభాగ డీన్ డా. వై.వి.కోటేశ్వర్ రావు, కార్యక్రమ నిర్వాహకులు డా. ఆర్.సంతోష్, ప్రొఫెసర్ డా. ఏ.వి. పరాంకుశం, డా.వై.తిరుమల, పలు కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

Date: 26/07/2025, Edition: 100(Vizianagaram), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

ఈనాడు
epaper.eenadu.net

# ఆవిష్కరణకు ప్రోత్సాహం



ముఖ్యఅతిథిని సత్కరిస్తున్న వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, అధ్యాపకులు

డెంకాడ, న్యూస్‌టుడే: స్టార్టప్ ఆవిష్కరణలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని ఏపీసీటీఈ మేనేజర్ డాక్టర్ భీమా లింగేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని జొన్నాడ లెండి ఇంజినీరింగ్ కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఆధ్వర్యంలో 'ఏపీసీటీఈ ఇండోవేషన్ సెంటర్ రీజనల్ మీటప్' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లింగేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నూతన ఆలోచనలను, పరిజ్ఞాన పురోగతికి స్టార్టప్ నెలకొల్పడానికి ఏపీసీటీఈ పలు ప్రోత్సాహక కార్యక్రమాలైన కపిల, పేటెంట్ ఫైలింగ్, యుక్తి, విద్యార్థుల ఇన్నోవేషన్, వ్యవసాయ, ఆర్గానిక్ ఆవిష్కరణ పథకాలను నిర్వహిస్తోందన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన గీతం కళాశాల ప్రిన్సిపల్ వెంచర్ కోచ్ చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులు ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ టి.హరిబాబు, డీన్ వై.వి.కోటేశ్వరరావు ముఖ్యఅతిథిని సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

Date : 26/07/2025 EditionName : ANDHRA PRADESH( VIZIANAGARAM ) PageNo :